# పత్రికా ప్రకటన

తేది.04.06.2018.

## సీసీ కెమేరాల నిఘా ద్వారా సెల్‌ఫోన్ దొంగిలించిన ఇద్దరు నిందితుల గుర్తింపు

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు పాత నేరస్తులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో సిసి కెమేరాల ద్వారా గుర్తించిన ఇద్దరు నిందితులను ది.04.06.2018న ఎన్.టి.ఆర్. కాంప్లెక్స్ వద్ద సిసిఎస్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా, ఇద్దరు వ్యక్తులు ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ది.23.05.2018న కారు డ్రైవర్ వద్ద సెల్‌ఫోన్ దొంగిలించినట్లు వెల్లడైంది.

ఈ కేసుకు సంబంధించి ది.23.05.2018న రాత్రి సుమారు 11 గంటల సమయంలో కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధి నందు సిటీ బస్‌టెర్మినల్ వద్ద ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ధౌర్జన్యంగా ఓలా క్యాబ్‌ను ఆపి కారు ఎక్కారు. అనంతరం కారు ప్రకాశం బొమ్మ వైపు నుండి లోబ్రిడ్జి వద్దకు రాగానే కారు డ్రైవర్ కారును ఒక ప్రక్కకు ఆపి, కారు యజమాని అనుమతి తీసుకోవాలని ఇద్దరు వ్యక్తులకు చెప్పి తన సెల్‌ఫోన్ నుండి తన కారు యజమానికి ఫోన్ చేసి మాట్లాడమని చెప్పి ఇద్దరు వ్యక్తులో ఒక వ్యక్తికి తన సెల్‌ఫోన్ ఇవ్వడం జరిగింది. ఇదే అదనుగా భావించిన ఇద్దరు నిందితులు సెల్‌ఫోన్ తీసుకుని అక్కడి నుండి పారిపోయారు. ఈ కేసును క్షుణ్ణంగా పరిశీలించిన సిసిఎస్ ఒన్‌టౌన్ పోలీసుల సహకారంతో పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన సీసీ కెమేరాల పుటేజీని పరిశీలించి సెల్‌ఫోన్ దొంగిలించి పారిపోయిన ఇద్దరు వ్యక్తులను గుర్తించి, ఎన్.టి.ఆర్. కాంప్లెక్స్ వద్ద సిసిఎస్ పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది.

కృష్ణాజిల్లా మైలవరంకు చెందిన అక్కి గోపిరాజు (28) మరియు విజయవాడ గుంటుపల్లికి చెందిన కాలసాని నాగరాజు (29)లు ఇద్దరు స్నేహితులు. వీరిలో అక్కి గోపిరాజు ఏపి ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో డైరక్టర్ వద్ద అలాగే కాలసాని నాగరాజు అనే వ్యక్తి ఏపి వర్క్స్ & అకౌంట్స్ జాయింట్ డైరక్టర్ వద్ద కారు డ్రైవర్లుగా పని చేస్తున్నారు. నేరం జరిగిన రోజు మద్యం సేవించి ఉన్న ఇద్దరు వారి వద్ద ఉన్న డబ్బులు అయిపోవడంతో ఉద్దేశ్యపూర్వకంగా కారు డ్రైవర్ వద్ద నుండి సెల్‌ఫోన్ దొంగిలించి పారిపోవడం జరిగింది.

**ప్రజలకు గమనిక :**

ఈ మధ్య కాలంలో వివిధ దొంగతనం కేసుల్లో నేరస్థులును గుర్తించి పట్టుకోవడంలో సీసీ కెమేరాలు ప్రముఖ పాత్ర పోషించాయి. ఏదైనా సంఘటన/నేరం జరిగినప్పుడు సాంకేతికంగా ఆధారాలను గుర్తించడం లేదా సేకరణ మరియు విశ్లేషణ ద్వారా తప్పు చేసిన వారిని పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. విజయవాడ నగరం సీసీ కెమేరాల నిఘా నీడలో ఉంది. నగరంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని, వివిధ రకాల నేరస్థులను, చట్టవ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను, మద్యం సేవించి రోడ్లపై అల్లర్లకు పాల్పడే వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అటువంటి చర్యలకు పాల్పడే వారు ఎంతటివారైనా ఎట్టి పరిస్థితులలోనూ ఉపేక్షించేది లేదని తెలియజేస్తున్నాము.

--xx--